# సానుభూతి

## న్యాయపతి కమలారాంజీ

హౌరా–చెన్నై మెయిల్ ఎక్కాను. త్రీటయిర్ ఎ.సి.లో ఫిఫ్టీటూ నెంబరు బెర్త్ నాది. హౌరా స్టేషనంతా జనసందోహంతో కోలాహలంగా వుంది. సాల్ట్‌లేక్ సిటీ నుండి హౌరా రావడానికి టాక్సీలో గంటసేపు పట్టింది. నా బెర్త్‌క్రింద సూట్‌కేస్ వుంచి సీటుమీద రిలాక్సయి కూర్చున్నాను. మెయిల్ అప్పుడే పూపందుకుంది. ఆంధ్రభూమి తీసి పేజీలు తిరగెయ్యడం మొదలుపెట్టాను. యధాలాపంగా ఎదురుబెర్త్ వైపు చూసాను. ఎవరో అమ్మాయి! మంచులో తడిసిన గులాబీలా స్వచ్ఛంగా, సన్నజాజి తీగలా సన్నగా, మల్లెపూవంత తెల్లగా... చక్కగా.. చూడ ముచ్చటగా వుంది. ఆమె ధరించిన అద్దాల చుడీదార్ కూడా చాలా బాగుంది. ఆ డ్రెస్ ఆమెకి మరింత అందాన్ని తెచ్చిపెట్టింది. సాధారణంగా నేను ట్రైన్ ఎక్కాక మళ్ళీ దిగినదాకా ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడను. కాని ఆ అమ్మాయితో ఎందుకో మాట్లాడాలనిపించింది.

''కహా తక్ జావోగే?'' అని అడిగాను హిందీలో.

నాకట్టు–బొట్టు చూసో, లేక నా చేతిలోని ఆంధ్రభూమిని చూసో నా మాతృభాష తెలుగు అని పసిగట్టేసినట్టుంది.

''నేను విశాఖపట్నం వెళ్తున్నాను ఆంటీ!'' అంది.

నేను గతుక్కుమన్నాను.

తెలుగువాళ్ళు, తెలుగు తెల్సినవాళ్ళు మనదేశంలో ఎక్కడపడితే అక్కడ వున్నారనిపించింది. సంతోషంతో నా ముఖం విప్పారింది.

''మీరు తెలుగువాళ్ళా?'' అడిగాను.

''లేదు ఆంటీ! మాది ఏక్కువల్‌గా కేరళ. కొచ్చిన్‌లో అమ్మవుంది. మా యింటిపక్కన తెలుగు ఫామిలీ వుంది. వాళ్ళదగ్గర తెలుగు నేర్చుకున్నాను. కలకత్తాలో నర్స్ ట్రైనింగ్ అయ్యాను. విశాఖపట్నం సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో జాబ్ చేస్తున్నాను. కలకత్తా పనిమీద వచ్చాను. తిరిగి వైజాగ్ వెళ్లిపోతున్నాను.'' గడ గడా వల్లించింది. 'మాటకారే!' అనుకున్నాను.

''మీరెక్కడదాకా వెళ్తున్నారు ఆంటీ?'' అడిగింది కుతూహలంగా.

''నేను కూడా విశాఖపట్నమే. ఇంతకీ నీ పేరేమిటమ్మా?''

''ఆషా! ఆషా సుగోథన్!'' వింతగా తోచింది ఆపేరు నాకు.

''నీకు పెళ్లయిందా?''

ఆ అమ్మాయి నా సంశయాన్ని అర్థం చేసుకున్నట్టుగా–

''లేదు ఆంటీ! సుగోథన్ మా నాన్నగారి పేరు!''

''కొచ్చిన్‌లో మీ అమ్మ–నాన్నగారు అందరూ వుండగా వుద్యోగం కోసం యింతదూరం రావడం అంటే ఆశ్చర్యంగానూ, ఆనందంగానూ వుంది. అవునూ.. నువ్వు ఈ నర్సుకోర్సునే ఎందుకు ఎన్నుకున్నావు?''

ఆషా నవ్వింది నా ప్రశ్నకి.

''మానవసేవే మాధవసేవ అని మీకు తెల్సేవుంటుంది! ఆత్మీయతాభావంతో, ప్రేమతో రోగులకు సేవ చెయ్యడంలో ఎంతో ఆత్మసంతృప్తి వుంది'' అలా అంటున్నప్పుడు ఆమె కళ్లు మెరిసాయి!

''మీ నాన్నగారు ఏం చేస్తూవుంటారు?''

వాళ్ల నాన్నగారి విషయం ఎత్తేసర్కి ఆ అమ్మాయి ముఖం పాలిపోయింది. ఆమె వదనంలో విషాద ఛ్చాయలు కమ్ముకున్నాయి. మౌనం వహించింది ఆషా. నేను కించిత్ బాధపడ్డాను.

''అయ్యో! అనవసరంగా అడిగానేమో. నీకిష్టంలేకపోతే చెప్పొద్దు. ఇందులో బలవంతం ఏమీలేదు'' నొచ్చుకుంటూ అన్నాను.

''ఫర్వాలేదు ఆంటీ! దానిదేముంది. ఎవరైనా యిలాంటి ప్రశ్నలే వేస్తారు. కాని ఎందుకో మిమ్మల్ని చూస్తూంటే ఎవరో ఆత్మీయుల్ని చూసిన ఫీలింగ్ కలుగుతున్నాది! మా నాన్నగారి గురించి అంతా చెప్పి నా మనసులోని బరువుని దించుకోవాలని అనిపిస్తున్నాది'' అని తన కథని చెప్పడం మొదలుపెట్టింది ఆషా.

• • •

సుగోథన్ మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్, భూటాన్‌లో అసిస్టెంట్ ఫైనాన్స్ ఆఫీసరు. అందమైన భార్య, ఎనిమిదేళ్ల కూతురు వున్నారు. కొచ్చిన్‌లో వాళ్ల స్వంత ఇల్లు వుంది. బంధువులంతా అక్కడే వున్నారు. ప్రతీ సంవత్సరం వీలుచూసుకుని పెళ్లాం, కూతురితో కేరళవెళ్లి అందర్నీ కల్సి సరదాగా గడిపి వస్తూ వుంటాడు.

సుగోథన్, మీరా చాలా అన్యోన్యంగా వుండేవారు. వ్యక్తిగా అతను చాలా మంచివాడు. భార్య మాటకి గౌరవం, విలువ ఇస్తాడు.

ఒకసారి కొచ్చిన్ వెళ్లినప్పుడు మీరా, వాళ్ల పినతండ్రిని కలవడానికి వెళ్లింది. అతనికి ఒక్కర్తే కూతురు. పేరు రోజీ. మీరా, అతన్ని పలకరించగానే అతను కళ్ల నీళ్లు పెట్టుకున్నాడు.

''ఎందుకలా బాధపడతారు చిన్నానా?'' అడిగింది మీరా.

''బాధపడక ఏం చెయ్యమంటావమ్మా! వున్న ఒక్కగానొక్క కూతురికి పెళ్లి చెయ్యడానికి నాదగ్గర చిల్లిగవ్వలేదు. ఎలాగో కష్టపడి చదివించాను. అది వుద్యోగం చేస్తే దాని జీతంతో ఎలాగో రోజులు గడుస్తాయని ఆశపడ్తున్నాను. దానికి ఎక్కడా వుద్యోగం దొరకడంలేదు. అమ్మా! మీరా! మీ ఆయన పెద్దవుద్యోగంలో వున్నాడు కదా. మీ ఆయనకి చెప్పి అక్కడ ఏదైనా వుద్యోగం వేయించకూడదూ! అలా చేస్తే నీకెంతో ఋణపడివుంటాను. దానికి నేనెలాగూ పెళ్లి చెయ్యలేను. అది వుద్యోగం చేసి డబ్బు పంపిస్తే యిల్లు గడుస్తుంది. నువ్వు నాకు ఈ సహాయం ఎలాగైనా చెయ్యాలి!''

పాపం ఏడ్చేసర్కి మీరా మనసు జాలితో ద్రవించిపోయింది.

''అలాగే చిన్నానా! మీరంతగా చెప్పాలా! నేను తప్పకుండా మా వారికి చెప్పి రోజీకి వుద్యోగం వచ్చేలా చేస్తాను. నువ్వేం బెంగపెట్టుకోకు. సరేనా!'' చిన్నాన్నని వూరడించింది మీరా. వాళ్లు భూటాన్ వెళ్లేటప్పుడు రోజీ బయోడేటా పట్టుకెళ్లింది మీరా. రోజీకి ఎలాగైనా వుద్యోగం చూడమని భర్తతో చెప్పింది. సరేనన్నాడు సుగోథన్. బయోడేటా ఆఫీసుకి పట్టుకెళ్లాడు. అనుకోకుండా వాళ్ల ఆఫీసులోనే ఒక క్లర్కు పోస్టు ఖాళీగా వుందని తెలిసింది. రోజీని ఇంటర్వ్యూకి పిల్చారు.

రోజీ ఎప్పుడూ కొచ్చిన్ దాటి ఎక్కడికీ వెళ్లలేదు.

భూటాన్ వెళ్లడం అంటే ఆమెకి ఏదో భయం పట్టుకుంది. మీరా ఫోన్‌లోనే ఆమెకి ధైర్యం చెప్పింది.

''నువ్వేం భయపడకు. బావగారు స్టేషన్‌కి వచ్చి నిన్ను రిసీవ్ చేసుకుంటారు!'' ఎలా రావాలో డైరెక్షన్స్ అన్నీ ఇచ్చింది మీరా.

రోజీ కొచ్చిన్ నుండి కొచ్చిన్-గౌహతి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరింది. న్యూ జలపాయ్‌గురి స్టేషన్‌లో దిగింది. ఆ స్టేషన్ వెస్ట్‌బెంగాల్‌లో వుంది. అక్కడ్నుంచి మరో చిన్నట్రెన్ క్యాచ్ చేసి అలిప్జర్‌ద్వారా వెళ్లింది. పుంట్ షోలింగ్ భూటాన్ బోర్డరులోవున్న చిన్న టౌన్. సుగోథన్ అక్కడ్నుంచి కార్లో అలిప్జర్‌ద్వార్ వచ్చి రోజీని రిసీవ్ చేసుకున్నాడు. ఆ టౌన్‌కి అనుకుని జయగాన్ వుంది. జయగాన్ మాత్రం ఇండియాలో వుంది. ఆ రెండింటికీ మధ్య రోడ్డు వుంది. రోడ్డుకి ఇటువైపు ఇండియా, అటువైపు భూటాన్! ఆ రోడ్డుకి నోమాన్స్ లేండ్ అని పేరు! సుగోథన్ ఆఫీసు పుంట్‌షోలింగ్‌లో వుంది. జయగాన్‌లో సుగోథన్ ఇల్లు కట్టుకున్నాడు. అక్కడేవుంటున్నాడు. రోజీకి వుద్యోగం దొరికింది. మీరా ఆనందానికి హద్దుల్లేవు. వాళ్ల చిన్నాన్నకి ఫోన్ చేసి చెప్పింది.

''మీరు హేపీగా వుండండి చిన్నానా! రోజీకి వుద్యోగం దొరికింది. ఇప్పుడింక కష్టాలు గట్టెక్కినట్టే!'' అంది మీరా సంతోషంగా.

''రోజీ! నువ్వు పార్టీ ఇవ్వాలి. తప్పించుకుంటే ఒప్పుకోం తెల్సిందా?'' రోజీని అభిమానంగా దగ్గర కూర్చోబెట్టుకుంటూ హుషారుగా అంది.

సుగోథన్ నవ్వాడు.

''పాపం! రోజీని పార్టీ ఇమ్మంటే ఎలా యిస్తుంది? తన దగ్గర డబ్బుండాలి కదా. ఇంకా ఒక నెల జీతం కూడా అందుకోలేదు...'' ఒక నిముషం ఆలోచించి వెంటనే ''ఓపని చేద్దాం మీరా! మనమే రోజీకి పార్టీ ఇద్దాం. ఎలావుంది ఐడియా!''

మీరా భర్తవైపు మెచ్చుకుంటున్నట్టుగా చూసింది.

''వెరీగుడ్. బ్రహ్మాండమైన ఐడియా. పదండి. ఇంక ఆలస్యం దేనికి'' అంది. అందరూ రెడీ అయ్యారు. సుగోథన్ కారుని భూటానీస్ రెస్టారెంట్ హోటల్ డ్రక్ దగ్గర ఆపాడు. స్పెషల్ అయిటమ్స్ ఛీజ్ మొమొ, ఈటా దట్షీ, ఎగ్ థుప్కాలకి ఆర్డరు ఇచ్చాడు. పది నిముషాల్లో వేడి వేడిగా పొగలు కక్కుతున్న ఫుడ్ అయిటమ్స్ టేబుల్‌మీదకు వచ్చి చేరాయి.

అలవాటులేని ఫుడ్ కావడంవల్ల రోజీ అదోలా ముఖంపెట్టింది. రోజీ ముఖం లోకి చూసి మీరా-

''తినిచూడు రోజీ! చాలా టేస్టీగా వుంటాయి. ఒకసారి తింటే మరి వదలవు'' తను స్పూన్‌తో కొంచెం నోట్లో పెట్టుకుని నవ్వుతూ అంది.

రోజీ సుగోథన్ ఇంట్లోనే వుంటున్నది. అక్కడి భాష రాదు. కొత్త ప్లేస్. ఇంకెక్కడైనా వుండడమంటే అసాధ్యం. వేరేగా వుందామన్నా మీరా ఒప్పుకోలేదు.

''వయసులో వున్న ఆడపిల్లవి. ఒంటరిగా బయట ఎలా వుంటావు? ఒంటరిగా వుండడం అంత మంచిదికాదు. ఎన్నో ప్రమాదాలు పొంచివుంటాయన్న విషయం నీకింకా తెలీదు. నువ్వు మాతోనే వుండు.'' అని చెల్లెల్ని అభిమానంగా చేరదీసింది. రోజీ సుగోథన్ ఆఫీసులోనే పని చేస్తున్నది.





## ముగ్గులు

''ఏరా! ఈమధ్య ముగ్గులేయడం నేర్చుకుంటున్నావు ఎందుకని?'' అడిగాడు బాలు సీరియస్‌గా ముగ్గులేస్తున్న రాజుని చూస్తూ.

''మరేం లేదురా. మా పక్కింటి సుమలతను ముగ్గులోకి దించుదామని!'' చెప్పాడు రాజు.

## ఆట

''జీవితమే ఒక ఆటలాంటిది'' గాయాలతో తన దగ్గరకొచ్చిన పేషెంట్‌తో ట్రీట్‌మెంట్ తరువాత అన్నాడు డాక్టర్.

''అవునవును. నేనిప్పుడు పరిగెడతాను. వీలైతే నన్ను పట్టుకుని మీ ఫీజు వసూలు చేసుకోండి'' అంటూ పరుగెత్తాడు సదరు పేషెంట్.

**-శ్రీనివాస్ వల్లాల** (నారాయణఖేడ్)

## దించిన తల

''మా అమ్మాయికి దించిన తల ఎత్తకుండా పని చేసుకువెళ్ళే అబ్బాయి వుంటే సంబంధం చూడండి.''

''పాత కాగితాలు ఏరుకుంటూ దించిన తల ఎత్తకుండా పని చేసుకెళ్ళే కుర్రాడున్నాడు చూడండి'' ఫోటో బైటపెట్టాడు పెళ్లిళ్ళ పేరయ్య.


**-పి.వి.రమణకుమార్** (చిలకలూరిపేట)

## ప్రేమ

''ప్రేమలో పడ్డావుకదా! ఎంతవరకూ వచ్చింది నీ ప్రేమ వ్యవహారం?'' అడిగాడు గిరి.

''క్లైమాక్స్ సీన్ ఇంకా రాలేదు. కానీ మధ్యలో ఇంకో ప్రేమికుడు జొరబడ్డాడు'' చెప్పాడు బాధగా హరి.

**-ఎల్.పి.చంద్ర** (ధర్మవరం)




అందుకని సుగోధన్ ఆఫీసుకి కార్లో వెళ్తున్నప్పుడు రోజీని కూడా తీసుకువెళ్తున్నాడు. ఆవూరు కొత్త. ఆ ప్రాంతం కొత్త.

''అక్కా! నువ్వూ, బావ వున్నారు కాబట్టి సరిపోయింది. లేకపోతే భాషరాని ఇలాంటి వూర్లో నెగ్గుకు రావడం చాలా కష్టం.'' అంది రోజీ నిజాయితీగా.

మీరాకి నెలతప్పిందని తెలియగానే సుగోధన్ చాలా సంతోషించాడు.

అమ్మాయి పుట్టిన ఎనిమిదేళ్లకి మళ్లీ మీరాకి గర్భం రావడం తల్చుకుంటే మనసుకి చాలా ఉత్సాహంగా వుంది. మీరాతో ఏపనీ చెయ్యనివ్వకుండా ఇంట్లో అన్ని పన్లు చేస్తూ బావగార్కి కావల్సినవి అందిస్తూ చాలా సహాయంగా వుంటున్నది రోజీ. పురుటికి కొచ్చిన్ వెళ్లడానికి ముందు మీరా కళ్లనీళ్లు పెట్టుకుంది.

''రోజీ! బావగార్ని జాగ్రత్తగా చూసుకో. ఆయన ఆలన పాలన చూడ్డానికి ఇక్కడ ఎవరున్నారు? నువ్వున్నావన్న ధైర్యంతో నేను డెలివరీకి వెళ్తున్నాను. ఆయన ఆకలికి ఆగలేరు. చిన్నపిల్లాడిలా నానా హంగామా చేసేస్తారు.'' వెళ్లేటప్పుడు అప్పగింతలు పెట్టింది రోజీకి.

సుగోధన్‌కీ బాధగానే వుంది భార్య వెళ్లిపోతూ వుంటే. కాని వెళ్లడం కంపల్సరీ అయినప్పుడు భరించక తప్పదు మరి.'' అనుకున్నాడు మనసులోనే. మీరా తన కూతురు ఆషాని తీసుకుని పురుటికి కొచ్చిన్ వెళ్లింది...

ఇంట్లో సుగోధన్, రోజీ ఇద్దరేవున్నారు. రోజీ పొద్దున్నే లేచి కాఫీ కలిపి బావగారికివ్వడం, వంట చేసి దగ్గర కూర్చుని అన్నీ కొసరి కొసరి వడ్డించడం, తను కూడా తిని రెడీ అవడం, సుగోధన్ పక్కనే కూర్చుని కార్లో వెళ్లడం, తోవంతా వర్షం. చల్లటి చలిగాలులు...

రోజూ ఆఫీసుకి కార్లో వెళ్లడం, రావడం, ఒకే ఆఫీసులో పనిచెయ్యడం, ఒకే ఇంట్లో వుండడంతో వాళ్లిద్దరి మధ్యా చనువు బాగా పెరిగింది. రోజీ పడుకునే గది మారిపోయింది. వాళ్లిద్దరూ ఒకటయ్యాక ఇంక వాళ్లిద్దరి సరదాలకి-సరాగాలకి అంతులేదు. ఫలితంగా.. రోజీ గర్భవతి అయింది. ఆమె ఎందుకో కొంచెం భయపడింది. సుగోధన్ ఆమెకి ధైర్యం చెప్పాడు.

''రోజీ! నువ్వు ఇవాళ ఆఫీసుకి రావద్దు. రెస్టు తీసుకో. సాయంత్రం నేనొచ్చేసర్కి రెడీగా వుండు. నిన్ను ఒకచోటుకి తీసుకువెళ్తాను.''

''నేను రాను. మీరు నన్ను పెళ్లిచేసుకు... తర్వాతే నేను మీతో ఎక్కడికైనా వచ్చేది.'' ... అంది రోజీ.

సుగోధన్‌కి గుండెలో రాయిపడింది. ... వుండగా మళ్లీ పెళ్లికి చట్టం ఒప్పుకోదు. పెళ్లి ... కోకపోతే రోజీ ఒప్పుకోదు. బాగా ఆలోచించాడు.

సాయంత్రం సుగోధన్ రోజీని కోవెలకి తీసుకె... ళ్లాడు. అక్కడ దేవుడి సమక్షంలో ఆమె మెడలో మంగళసూత్రం కట్టాడు. ఇద్దరూ ఇంటికి వచ్చారు.

''ఇంతకీ మీరా సంగతి ఏం చేస్తారో చెప్పనేలేదు'' అంది రోజీ అతని ముఖంలోకి పరీక్షగా చూస్తూ. సుగోధన్ మీరాకి విడాకులు ఇచ్చేస్తే తన మార్గం మరింత క్లియర్ అయిపోతుంది.

సుగోధన్ తను ఎలా చెప్తే అలా వింటాడు. ఇప్పుడు సుగోధన్ పూర్తిగా తనవాడు. అతనికి తన మాటే వేదమంత్రం. అయినా సందేహ నివృత్తికోసం అడిగింది.

''రోజీ! నీ ఇష్టంవచ్చినట్టు నువ్వు చెయ్యి. నేను నీ నిర్ణయానికి కట్టుబడి వుంటాను. నువ్వు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మధ్యలో నేను అడ్డురాను.'' అన్నాడు సుగోధన్.

''అయితే మీరు విడాకుల పత్రం సిద్ధం చేసిపుంచండి. మీరా రాగానే ఆమెచేత సంతకం పెట్టించి విడాకులు తీసుకోండి'' అంది కఠినంగా.

సుగోధన్‌కి మొదటిసారిగా, తను తొందరపడ్డాడేమోననిపించింది. మీరా అంటే సుగోధన్‌కి చాలా ఇష్టం. ఆమె చాలా మంచిది. ఆమె మనసు కష్టపెట్టడం సుగోధన్‌కిష్టంలేదు.

కాని రోజీ పట్టుదల చూస్తే అతనికి కొత్తగా భయం పట్టుకుంది. అతని మనసు జడపదార్థంలా అయిపోయింది.

మీరా పండంటి కొడుకుని ఎత్తుకుని భూటాన్ చేరుకుంది. ఫోన్ చేసినా స్టేషనుకి ఆయన రాకపోయేసర్కి ఆమె కంగారుపడింది. మూడు నెలల పసికందుతో, ఎనిమిదేళ్ల కూతురితో ఇన్ని రైళ్లు ఎక్కి ఒక్కర్తీ వచ్చింది.

కొడుకు పుట్టాడని ఫోన్ చేసినా ఎలాంటి రెస్పాన్స్ లేదు?! అప్పట్నుంచి ఆమె మనసు ఏదో కీడు శంకిస్తున్నది. భర్తకి ఒంట్లో బాగులేదేమోనని ముందు కంగారుపడింది.

కానీ తీరా యింటికి వచ్చాక అక్కడి వాతావరణం చూసేసర్కి పరిస్థితి అర్థమైపోయింది ఆమెకి. ముఖ్యంగా బాగా ముందుకు పొడుచుకువచ్చి స్పష్టంగా కనిపిస్తున్న రోజీ కడుపువైపు చూసేసరికి ఎవరూ చెప్పకుండానే అన్నీ తెల్సిపోయాయి ఆమెకి.

కడుపులోంచి దుఃఖం తన్నుకొస్తూవుంటే, చంటిపిల్లాడ్ని భర్త కాళ్లముందు పెట్టి ఏడ్చింది మీరా.

''పిల్లలిద్దర్నీ ఏం చెయ్యాలో మీరే చెప్పండి. మీరు ఇంత మోసం చేస్తారనుకోలేదు. నా మంచితనాన్ని, అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని మీరు నా జీవి

తంతో ఆటలాడుకున్నారు.

మంచి-చెడుల కలయికవల్ల మంచికే ముప్పు వస్తుందని వూహించలేకపోయాను.'' ఆఖరిమాటని రోజీవైపు అసహ్యంగా చూస్తూ అంది.

సుగోథన్ మనసు మెత్తబడిపోయింది. అతను ఏదో అనేంతలో రోజీ సుగోథన్‌వైపు గుడ్లురిమి చూసింది. మాటా-పలుకు లేకుండా సుగోథన్ బిగుసుకుపోయాడు. మెదడు మొద్దుబారిపోయింది. రోజీ, మీరాని తనతోపాటు ఆ యింట్లో వుండడానికే ఒప్పుకోలేదు. కేమిల్ అండ్ అరబ్ స్టోరీలా అయిపోయింది మీరా పరిస్థితి.

అడకత్తెరలో పోకచెక్కలా ఎవరికీ ఏమీ సర్దిచెప్పలేని విషమ పరిస్థితిలో ఇరుక్కున్నాడు సుగోథన్.

''తన భర్త పూర్తిగా రోజీ మత్తులో మునిగిపోయాడని గ్రహించడానికి మీరాకి ఎక్కువ సమయం పట్టలేదు. రోజీవైపు కోపంగా, బాధగా చూస్తూ అంది మీరా-

''రోజీ! నువ్వు నాకు చేసిన అన్యాయం నేను జన్మ జన్మలకి మర్చిపోను. అన్నం పెట్టిన చేతిని నరకడం లాంటిదే ఇప్పుడు నువ్వు చేసిన పని. నా భర్త మాట లురాని మూగవాడిలా నిలబడిపోయాడంటే.. అది.. నువ్వు కట్టుకున్న పుణ్యమే! నీ నిర్వాకమే.''

రోజీ ఏమాత్రం తగ్గలేదు. జంకూ-గొంకూ లేకుండా అంది,

''మాట్లాడ్డం నాకూ వచ్చు మీరా. సుగోథన్ ఒకప్పుడు నీ భర్త! కాని ఇప్పుడు నన్ను పెళ్లిచేసుకున్నాడు. అతను ఇప్పుడు నా భర్త.''

మీరా స్థాణువులా వుండిపోయింది ఆ మాట వినగానే.

''పెళ్లా! పెళ్లెప్పుడు చేసుకున్నారు? ఎలా చేసుకున్నారు? ఏవండీ! మీది గవర్నమెంటు సర్వీసుకదా. మొదటి భార్య వుండగా రెండోపెళ్లి ఎలా చేసుకున్నారు? అది చట్టరీత్యా నేరమని మీకు తెలీదా?! నేను మీమీద చీటింగ్ కేసు పెడతాను. బైగామీఛార్జ్ కింద మీకు జైలుశిక్ష తప్పదు'' అని బెదిరించింది.

సుగోథన్‌కి కాళ్లక్రింద భూమి కదిలిపోతున్నట్టుగా వుంది. వెనక నుయ్యి ముందు గొయ్యి అన్నట్టుంది అతని పరిస్థితి. మీరాకి విడాకులు ఇవ్వడం సుగోథన్‌కి ఏమాత్రం ఇష్టంలేదు. కాని రోజీ మీరాకి వెంటనే విడాకులు ఇచ్చేయమని, ఆమెని కేరళ పంపించీమని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమె ఈ యింట్లో వుండడానికి వీల్లేదని పట్టుబట్టింది. ఆఖరికి సుగోథన్ ప్రాణంలేని బొమ్మలా మనసు రాయిచేసుకుని వుండిపోయాడు.

రోజీ నిర్లక్ష్యంగా అంది, ''నువ్వు నన్ను ఏమీ చెయ్యలేవు. సుగోథన్‌కి ఇక్కడున్న ఇన్‌ఫ్లూయన్స్ నీకు బాగా తెల్సు! నువ్వు మర్యాదగా పిల్లల్ని తీసుకుని ఈ వూరువదిలి వెళ్లిపో. ఇప్పుడు నీకిక్కడ నీదంటూ ఏమీ మిగల్లేదు. సుగోథన్ నావాడు. కేవలం నా మనిషి.

లేనిపోని ఆశలు పెట్టుకుని హద్దులుమీరి ప్రవర్తించి మా పచ్చటి బ్రతుకులో అశాంతిని నింపకు! నువ్వు కొచ్చిన్ వెళ్లిపో. మరెప్పుడూ పొరపాటున కూడా ఇక్కడకు రావడానికి ప్రయత్నించకు. జాగ్రత్త!'' ఆమె అంత కఠినంగా మాట్లాడగలదని మీరా కలలో కూడా వూహించలేదు.

'హద్దులుమీరి ప్రవర్తించింది ఎవరు? అదా? నేనా? పచ్చని జీవితాలలో అశాంతిని నింపింది ఎవరు? అదా? నేనా? ప్చ్.. ఏమిటిదంతా. రోజీ నా భర్తని వల్లో వేసుకుంది. ఇప్పుడు నేనేమీ చెయ్యలేను. విధికి తలవంచడం తప్పు!!' కుమిలి కుమిలి ఏడ్చింది.

సుగోథన్ కూడా రోజీ మాటల్లోని కాఠిన్యానికి నివ్వెరపోతూ దానికంతటికీ కారణమైన తనని తానే మనసులో తిట్టుకోసాగాడు.

కాని పైకి ఏమీ అనలేక రోజీ ముందు నోరెత్తలేక మౌనాన్ని ఆశ్రయించాడు. అవమాన భారాన్ని దిగమింగి నిరాశగా వెనుదిరిగింది మీరా. పిల్లల్ని తీసుకుని ఏడ్చుకుంటూ కొచ్చిన్ వెళ్లిపోయింది. ఆమెకి కోర్టులో కూడా న్యాయం దొరుకుతుందన్న నమ్మకం లేదు. 'న్యాయం' కొనుక్కునే వస్తువు అయిపోయింది. అది తనలాంటి నిస్సహాయురాలు కొనుక్కోవడం చాలా కష్టం.

ఆ తర్వాత.. పాత పేపర్లు కొని కవర్లు చేసి అమ్మడం, కుట్టుమిషన్ మీద బట్టలు కుట్టి డబ్బు సంపాదించడం, హోటల్లో వుల్లిపాయలు, కూరగాయలు తరిగి.. ఆ వచ్చిన డబ్బుతో పిల్లల్ని కష్టపడి పోషించి, పెంచి, పెద్దచేసి చదువు చెప్పించి ప్రయోజకుల్ని చేసింది.

ఈ కథ నా కథే ఆంటీ! ఇందులోని ఆషాని నేనే!'' చివరిమాట అంటున్నప్పుడు ఆమె అందమైన వెడల్పాటి కళ్లల్లో నీళ్లు చిప్పిల్లాయి.

ఆ అమ్మాయి ముఖం వాడిపోయిన గులాబీలా తయారయ్యింది.

ఆమె కథ విని నేను బాగా చలించాను. నా మనసు బాధగా మూలిగింది.

''ఆషా! ఆ తర్వాత మీనాన్నగారు మీ దగ్గరకు ఒక్కసారి కూడా రాలేదా?'' ఏ గూటిపక్షి ఆ గూటికే చేరుకున్నట్టుగా అతను తర్వాత పశ్చాత్తాపపడి పెళ్లాం, పిల్లల్ని కల్సుకోవడానికి వచ్చివుంటాడేమోనని ఎందుకో వూహించాను. నా వూహ నిజమైంది.

''వచ్చారు ఆంటీ! తను కావాలనుకున్న వ్యక్తి శాశ్వతంగా దూరమయ్యాక

## ఖచ్చితమైన 'సోలార్‌క్లాక్'

పశ్చిమ జర్మనీలో జంఘాన్స్ బ్లాక్ ఫారెస్ట్ కంపెనీ అభివృద్ధి చేసిన 'సోలార్‌క్లాక్' అతి ఖచ్చితమైంది. దీంట్లో 1,50,000 సంవత్సరాలకు ఒకే ఒక సెకెండు అటో ఇటో తిరుగుతుంది. 58 విశిష్టమైన సౌర ఘటాలతో ఈ సూర్య గడియారం సౌరశక్తి నిలయంలా నిర్మించబడింది. బర్న్స్‌విక్‌లో ఫిజికల్ టెక్నికల్ ఫెడరల్ ఇన్‌స్టిట్యూట్‌లో అటామిక్ క్లాక్ నుంచి దీనికి రేడియో ద్వారా టైం సిగ్నల్స్ వస్తాయి.

## నెక్ టైతో పీసా టవర్

ఇటలీలో వాలుతున్న పీసా టవర్ ఆ మధ్య పెద్ద నెక్ టైతో చుట్టబడింది. ఎరుపు, తెలుపు, ఆకుపచ్చరంగులతో ఈ టై సుమారు 43 మీటర్ల పొడవు, రెండు మీటర్ల వెడల్పు వుంది. ప్రపంచంలోకెల్లా ఇదే అతిపెద్ద నెక్ టై. 55 మీటర్ల ఎత్తైన ఈ పీసాటవర్ సంవత్సరానికి మిల్లీమీటరు చొప్పున వాలుతోంది.


## ఎత్తుగా ఎగిరిన గాలిపటం

1967 నవంబర్ 21న యు.ఎస్.ఎ.లో 'జేకుంజ్' ఎగరేసిన గాలిపటం ఆకాశంలో ఎంతో ఎత్తుగా ఎగిరింది. ఇది 28వేల అడుగుల ఎత్తుకు ఎగిరింది. ఆకాశంలో అత్యంత ఎత్తుకు ఎగిరిన గాలిపటం బహుశా ఇదే!

## ఫోర్క్‌ను కనిపెట్టిన రాజు

ఫ్రాన్స్ మూడవ రాజు హెన్రీ (1551-1589) ఆహారం గుచ్చి తినడానికి అనువుగా మొట్టమొదట 'ఫోర్క్'ను కనిపెట్టాడు. 1582వ సంవత్సరంలో ఒక హోటలులో ఏర్పరచిన విందులో రాజు దీన్ని ఉపయోగించాడు. ఆనాటినుండీ ఇది ప్రసిద్ధిలోకి వచ్చింది.

- జి.ఎస్.



## తెలుగులో తిరిగి బిజీ!

అగ్రహీరోలందరి సరసన నటించిన మీనాకి ఈమధ్య తెలుగు చిత్రాలు కరువయ్యాయి.



తమిళం, మళయాళం చిత్రాల్లో ఎడాపెడా నటిస్తోంది మీనా. మళయాళంలో సూపర్ హిట్ అయిన 'కమిషనర్ రుద్రమనాయుడు'లో యమ సెక్సీగా నటించి కుర్రకారు గుండెల్లో డైన మేట్లు పేల్చింది. ఈ చిత్రంలో ఆమె జర్నలిస్టు పాత్రను పోషించింది. ఈ చిత్రంతో తిరిగి తెలుగులో బిజీ అవుతానని చెబుతోంది మీనా.

## స్ఫూర్తి

సీనియర్ నటీమణుల్ని ఇన్‌స్పిరేషన్‌గా తీసుకుని వెండితెరపై భాసిల్లాలని వువ్విళ్లూరుతున్న తార స్నేహ. తమిళం నుండి వచ్చిన ఈ నటికి 'ప్రియమైన నీకు', 'తొలివలపు' చిత్రాలు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. ఇటీవల విడుదలైన 'పరవశం' చిత్రంతో పదిచిత్రాల్లో నటించే అవకాశం పొందింది. ప్రస్తుతం 'హనుమాన్ జంక్షన్' చిత్రంలో ముగ్గురు హీరోయిన్‌లలో ఒక హీరోయిన్‌గా నటిస్తోంది. ఎక్స్‌పోజింగ్‌కు ససేమిరా అంటున్న ఈమెకి తమిళం, హిందీ, ఇంగ్లీషు భాషలు ధారాళంగా వచ్చుట. కొంతకాలం దుబాయ్‌లో ఉండడంవల్ల అరబ్బు భాష కూడా వచ్చుట. అవకాశంవస్తే హిందీలో కూడా నటిస్తానంటోంది.

-మానస

అమ్మ, నేను గుర్తుకొచ్చాం!'' విరక్తిగా అంది ఆషా.

''ఏం జరిగింది?'' అడిగాను ఆతృతగా.

''ఒకరోజు నాన్నగారు, ఆ రోజీ, రోజీ కూతురు ముగ్గురూ కల్సి కారులో పుంటోపోలిన్ నుండి రింపూ వెళ్తున్నారు చుకాఘాట్ మీదుగా. కారు యాక్సిడెంటు అయింది. దురదృష్టవశాత్తు రోజీ, ఆమె కూతురు అక్కడికక్కడే మరణించారు.

దాంతో నాన్నగారు పిచ్చివారైపోయారు. ఆఫీసుకి లాంగ్‌లీవ్ పెట్టేసి కొచ్చిన్ వచ్చేసారు. తనని క్షమించమని, అలాంటి తప్పు జీవితంలో మరెప్పుడూ చెయ్యనని, తను చేసిన తప్పుకి ఎలాంటి శిక్ష విధించినా ఆనందంగా అనుభవిస్తానని అమ్మని కాళ్లావేళ్లా పడి బ్రతిమలాడారు.

అయినా అమ్మ ఒప్పుకోలేదు. జీవితంలో ఒకసారి మోసపోయిన ఆడది మళ్లీ మళ్లీ మోసపోవడానికి సిద్ధపడదు.

పైగా ముక్కలైపోయిన ఆమె మనసు ఈ జీవితంలో తిరిగి అతుక్కోదు. అలాంటి భర్తని తిరిగి తన జీవితంలోకి ఆహ్వానించడం తెలివితక్కువ పని అని ఆమె దృఢనిశ్చయంతో చెప్పేసింది! ఆమె మనోధైర్యమే అన్ని సమస్యలను అధిగమించేటట్టు చేసింది.''

''పోనీలే ఆషా! ఇప్పటికైనా మీ కష్టాలు గట్టెక్కాయి. మీ జీవితాలు ఒక ఒడ్డుకి చేరుకున్నాయి.'' అన్నాను సానుభూతిగా.

''ఆంటీ! ఇంతసేపూ నాగురించే చెప్పాను. మీగురించి ఏమీ చెప్పలేదు. వైజాగ్‌లో మీరు ఎక్కడ వుంటున్నారు? అంకుల్ ఏం చేస్తున్నారు? మీకు పిల్లలెంతమంది... జస్ట్ టైమ్‌పాస్ కోసం చెప్పండి..''

జరిగినవన్నీ క్షణాల్లో మర్చిపోయే శక్తి ఆ దేవుడు ఆ అమ్మాయికిచ్చినట్టున్నాడు. హుషారుగా అడిగింది ఆషా.

''అంకుల్ ఆంధ్ర యూనివర్సిటీలో ఇంజనీరింగు కాలేజీ ప్రొఫెసరు. మేం ఇంజనీరింగు కాలేజీ క్వార్టర్స్‌లో వుంటున్నాం. మాకు ఒక అమ్మాయి, ఒక అబ్బాయి.

అమ్మాయికి పెళ్లయింది. కలకత్తాలో వుంది. అబ్బాయి ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. మావారికి నేనంటే ప్రాణం. నన్ను వదిలి అస్సలు వుండలేరు. స్టేషనుకి వస్తారు. చూద్దువుగాని. పరిచయం చేస్తాను'' అలా అంటున్నప్పుడు నా కళ్లు చిత్రంగా మెరిసాయి.

''ఆంటీ! యు ఆర్ వెరీ లక్కీ! ఇఫ్ మై గెస్ ఈజ్ కరెక్ట్ మీకు ఫార్టీఫైవ్ వుంటుందా? అయినా మీరు చాలా స్మార్ట్‌గా వున్నారు'' గల గల నవ్వుతూ అంది ఆషా.

నేను ఆ కాంప్లిమెంట్‌కి గర్వంగా ఫీలయ్యాను.

''ఇక్కడ మీ స్టాఫంతా కోఆపరేటివ్‌గా వుంటారా? జాబ్ శాటిస్‌ఫాక్షన్ వుందా?'' వూరికినే అడిగాను.

''జాబ్ మంచిదే ఆంటీ! కాని ఈమధ్య కొత్తగా ఒక సమస్య ఎదురయింది. మా డాక్టరుగారు సురేంద్ర మంచివారే. స్త్రీని ఎలా గౌరవించాలో అతనికి బాగా తెలుసు!

కాని ఆయన ఫ్రెండ్.. ఒకతను డాక్టరుగారి కోసం రోజూ వస్తూ వుంటారు. డాక్టరుగారి ఫ్రీ టైంలో ఇద్దరూ కబుర్లేసుక్కూర్చుంటారు. అతని ఫ్రెండ్‌కి యరౌండ్ ఫిఫ్టీ వుంటాయి. మనిషి బాగుంటాడు. కాని బుద్ధి మాత్రం మంచిది కాదు. డా. సురేంద్ర లేనిటైం చూసుకుని ఈమధ్య నన్ను అల్లరి చెయ్యడం మొదలుపెట్టాడు అతను.

''నువ్వు నన్ను సుఖపెట్టు. నీకోసం వేరే ఫ్లాట్ కొంటాను. అందులో మనిద్దరం వుందాం. నా మిసెస్‌కి ఎప్పుడూ వంట్లో బాగుండదు. బొత్తిగా జబ్బు మనిషి. దాంతో నాకేమాత్రం సుఖంలేదు. నువ్వు 'వూ' అంటే నిన్ను నా హృదయానికి రాణిని చేస్తాను.'' అంటూ సమయం దొరికినపుడల్లా పచ్చిగా వాగడం మొదలెట్టాడు.

''అంతే ఆషా! కులమేదైనా, జాతేదైనా, భాషేదైనా, రాష్ట్రమేదైనా, ప్రాంతమేదైనా, నాటికీ, నేటికీ ఆడదానికి కష్టాలు-కన్నీళ్లు.. వీటిలో మాత్రం ఏ మార్పురాలేదు. అవి అప్పటికీ-యిప్పటికీ- ఎప్పటికీ తీరేవి కావేమో? ఆడదానిచేత కన్నీరు పెట్టించేవారేగాని కన్నీరు తుడిచేవారు కరువైపోయారమ్మా!''

నాకు తెలియకుండానే నా రెండు కళ్లల్లోంచి రెండు కన్నీటిబొట్లు రాలిపడ్డాయి.

ఆషా అనుమానంగా, వింతగా చూసింది నావైపు.

వైజాగ్ స్టేషన్ వచ్చింది.

''ఈయనే మావారు! మీ అంకుల్!'' పరిచయం చేస్తూంటే ఆషా మావారి ముఖంలోకి చూసి చటుక్కున ముఖం అటు తిప్పేసుకుని ''వస్తాను ఆంటీ!'' అంటూ మరోమాట మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వకుండా అక్కడ్నుంచి వెళ్లిపోయింది.

సడన్‌గా ఆ అమ్మాయి అలా వెళ్లిపోవడానిక్కారణం నాకర్థమయి నిట్టూర్చాను.

ఎందుకంటే, మావారు డా. సురేంద్రకి క్లోజ్ ఫ్రెండ్. రోజూ హాస్పిటల్‌కి వెళ్లి సురేంద్రతో కబుర్లు చెప్పేది మావారే!

మీరా, ఆషాలమీద సానుభూతి చూపించిన నేను.. నామీద నేనే సానుభూతి చూపించుకోవల్సి వచ్చినందుకు సిగ్గుతో చితికిపోయాను.

★

